## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎస్. రవికుమార్

## సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 244/2008

**ఉత్తర్వు:**

రెండో అదనపు జిల్లా జడ్జి, రంగారెడ్డి జిల్లాలో దాఖలు చేసిన ఓ.ఎస్.నెం.58/2003 లోని ఐ. ఏ. నెం.1483/2006 లోని ఐ.ఏ .నెం. 825/2004 లో తేదీ 03.08.2007 నాటి ఉత్తర్వును ప్రశ్నిస్తూ ప్రస్తుత రివిజన్ దాఖలైనది.

**2.** ఓ.ఎస్.నెం.58/2003 లోని ఐ.ఏ.నెం.825/2004 లో దాఖలు చేసిన తుది డిక్రీ పిటిషన్ మరియు ఈ తుది డిక్రీ లో తమను ప్రతిపాదిత కక్షిదారులుగా, అనగా ప్రతివాదులు నెం. 6 నుండి 34 లుగా చేర్చుకొమ్మని, వారు ఈ వ్యాజ్యములోని షెడ్యూల్ ఆస్తిలో ఒక భాగం యొక్క కొనుగోలుదార్లు అని వారు వాదించారు. పిటిషనర్ల ప్రకారం, వారు సర్వే నెం. 143,144,145, మరియు 150 లలో ఇంటి స్థలాలను కొనుగోలు చేశారు మరియు వాటి స్వాధీనము మరియు అనుభవంలో ఉన్నారు వారి అమ్మకం దారులు ఈ పార్టిషన్ దావాలో అంతిమ డిక్రీలో కక్షిదారులు. ఖాళీ స్థలం భౌతిక స్వాధీనంలో ఉన్నందున, మరియు ఇళ్ళు నిర్మించుకున్నందున, డిక్రీ హోల్డర్లకు తుది కేటాయింపు సమయంలో న్యాయబద్ధమైన హక్కులను రూపొందించడానికి కూడా వారి ఉనికి తప్పనిసరి. ఈ పిటిషన్ను ట్రయల్ కోర్టు వ్యతిరేకించింది మరియు దాని ముందు ఉంచిన సాక్ష్యాలను పరిగణలోనికి తీసుకొని, ఆర్డర్ 10 సి. పి. సి.పిటిషన్ లో పిటిషనర్లు

క్లెయిమ్ చేసిన ఆస్తికి సంబంధించిన వివరాలు సూట్ షెడ్యూల్ ఆస్తి మరియు అంతిమ డిక్రీ లో చాలా భిన్నముగా ఉన్నాయని స్పష్టంగా నమోదు చేయబడ్డాయి. ఈ అంశంలోని విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న ట్రయల్ కోర్టు, ప్రతిపాదిత పక్షాల హాజరు అవసరం లేదని, తుది డిక్రీ విచారణను ఆలస్యం చేయడానికి ఉద్దేశపూర్వకంగా పిటిషన్ దాఖలు చేయబడిందని పేర్కొంది. ఈ రివిజన్ ను 2008 సంవత్సరంలో దాఖలు చేశారు.

**3.** తుది డిక్రీ పిటిషన్ ఇంకా పెండింగ్లో ఉందని, ఆస్తుల హద్దులను గుర్తించుటకు అడ్వకేట్ కమిషనర్ను నియమించామనీ, రంగారెడ్డి జిల్లా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి దాఖలు చేసిన ఓ. ఎస్. నంబర్ 834/2006 లో స్టే ఇచ్చిన దృష్ట్యా తుది కేటాయింపు ఇంకా జరగలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది సమర్పించారు. చిన్నతరహా కొనుగోలుదారులు అయిన ఈ పిటిషనర్ల హాజరును, న్యాయబద్ధమైన హక్కులను పరిష్కరించడానికి వాటాల కేటాయింపు సమయంలో అవసరమని, మరియు వాది మరియు పిటిషనర్ల అమ్మకందార్లు మధ్య లాలూచి ఉన్నందున, పిటిషనర్ల హాజరు తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు.

**4.** తేదీ 03.08. 2007 నాటి ఆక్షేపిత ఉత్తర్వుతో సహా సాక్ష్య పత్రాలను నేను పరిశీలించాను సర్వే.నెం.143, 144, 145 మరియు 150 లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన విషయాంశముతో కూడిన పిటిషనర్ల ప్రత్యేక కేసు.విచారణ న్యాయస్థానం లోని ఐ. ఏ. నెం. 825/2004 లో పేర్కొన్న షెడ్యూల్ ను సూచిస్తూ, మచ్చ బొల్లారం గ్రామంలో సర్వే . నెం 145లో ఎకరా 1.20 గుంటల విస్తీర్ణం గల భూమి ఖచ్చితమైన

సరిహద్దులతో ఉందని అది విషయాంశమని మరియు సర్వే నెం. 145లో మిగిలిన భాగం షెడ్యూల్ ఆస్తి  పశ్చిమాన ఉందని, మొత్తం ఎకరా 3.20 గుంటల మేర ఉందని నమోదు చేశారు. పిటిషనర్లు ఇచ్చిన వివరణాత్మక వివరాలు ఐ. ఎ. నెం. 825/2004 లో తుది డిక్రీ ప్రక్రియలోఉన్న దావా ఆస్తికి చాలా భిన్నంగా ఉన్నాయని,  విచారణ కోర్టు వెల్లడించింది.పిటిషనర్లు తమ హాజరీ అవసరమని నిరూపించుకోవడానికి , వారు ఆస్తిలో భాగాన్ని సర్వే.నెం. 145 లో ఎకరా 1.20 గుంటల  మేర భాగాన్ని ఆస్తికి సంబంధించిన హక్కుగా  నిరూపించుకోవాలి. ఇది ఐ.ఏ.నెం.825/2004 లో తుది డిక్రీలో చూపిన సరిహద్దులలోపల ఉండాలి.పిటిషనర్లు హక్కుగా కోరుతున్న ఆస్తి ప్రత్యేకమైనదని, సూట్ షెడ్యూల్ ఆస్తి నుండి భిన్నంగా ఉందని కనిపించే అటువంటి సాక్ష్యము ప్రవేశబడలేదని స్పష్టమవుతోంది. అయితే, ట్రయల్ కోర్టు సరిగ్గా పేర్కొన్నట్లుగా, ఈ పిటిషన్ తుది డిక్రీ కార్యకలాపాలను ఆలస్యం చేయడం తప్ప మరొకటి కాదు, అందువల్ల, ట్రయల్ కోర్టు ఉత్తర్వులో ఎటువంటి చట్టవిరుద్ధత లేదా అధికార పరిధికి సంబంధించిన లోపాన్ని ఈ కోర్టు పునరాలోచన అధికారాలను ఉపయోగించి జోక్యం చేసుకోవడానికి కారణం నాకు కనుగొనబడలేదు.రికార్డు చూసినదాన్నిబట్టి , సి. ఆర్. పి. నెం. 1857/2010 ని తేదీ 01.12.2014 నాటి లేఖ ద్వారా ఉపసంహరించుకున్నారు. మరియు ఈ రివిజన్ ను ఉపసంహరించుకోవడం వలన కొట్టివేయడమైనది.

**5.** ఈ కారణాల వల్ల ఈ రివిజన్ ను కొట్టి వేయడమైనది.

**6.** వివిధ పిటిషన్లు పెండింగ్లో ఉంటే వాటిని ముగించడమైనది.ఎలాంటి

ఖర్చులు లేవు.

తేదీ:13 ఏప్రిల్' 2016.

ఎస్.రవికుమార్,న్యాయమూర్తి